# డల్లాస్‌లో 'టాంటెక్స్' సాహిత్య గోష్టి

డల్లాస్: ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) వారి సాహిత్యవేదిక ప్రథమ వార్షికోత్సవ సం దర్భంగా జూలై 14న డల్లాస్ నగరంలోని స్థానిక హిందూ దేవాలయంలో సాహిత్య సంగీత సమ్మేళన ం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సాహితీవేత్తలు బలభద్రపాత్రుని రమణి, రాళ్లబండి కవితా ప్రసాద్, గొల్లపూడి మారుతీరావు, తెలుగు అకాడమీ సంచాలకులు ఆచార్య ప్రతాప్‌రెడ్డి, ప్రముఖ సినీ గాయకులు జి.ఆనంద్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. మంజు తెలిదేవర, గాయత్రి భోగపల్లి 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గీతం ఆలపించిన పిదప టాంటెక్స్ అధ్యక్షురాలు శ్యావ ు రుమాళ్ల స్వాగతోపన్యాసం చేశారు. తానా కార్యదర్శి ప్రసాద్ తోటకూర నిర్వహణలో సాహిత్య గోష్టి మొదటి విభాగం ప్రారంభమయింది.



ప్రముఖ నవలా రచయిత్రి బలభద్రపాత్రుని రమణిని ఎమ్వీయెల్ ప్రసాద్ సభకు పరిచయం చేశారు. అనంతరం 'తెలుగు సినిమాలపై నవలల ప్రభావం' అనే అంశంపై ఆవిడ ప్రసంగించారు. వ ాలపల్లి మొదలుకుని శరత్ నవలలు, మాదిరెడ్డి, యుద్ధనపూడి, కోడూరి, యండమూరి నవలలు సినిమాలుగా తీయబడిన వైనాన్ని, ఆ నవలల్లోని సామాజికాంశాలు ఆయా సినిమాల్లో ప్రతిబింబిం చబడ్డ విధానాన్ని ఆవిడ సోదాహరణంగా వివరించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి గొల్లపూడి వ ారుతీరావును ప్రసాద్ తోటకూర సభకు పరిచయం చేశారు. ఆయన తన కీలకోపన్యాసంలో 'ఆత్మకథల కథ' అనే అంశంపై ప్రసంగిస్తూ తాను చదవిన అనేకమంది ప్రముఖుల ఆత్మకథలను సభకు పరిచయం చేస్తూ, ఆత్మకథల్లోని కోణాల్ని, వాటిల్లో రాయదగిన, రాయగూడని అంశాలను ప్రస్తావించారు.

మధ్యాహ్న భోజన విరామం తర్వాత చంద్రశేఖర్ కన్నెగంటి నిర్వహణలో ప్రారంభమయిన రెండో విభాగంలో 'తెలుగుభాష ప్రాశస్త్యం -భవిష్యత్తు' అనే అంశంపై డాక్టర్ ప్రతాప్ రెడ్డి ప్రసంగిస్తూ తెలుగుభాషకు ప్రాచీన హోదా ఎందుకు అవసరమో వివరించారు. తర్వాత రాళ్లబండి కవితాప్రసాద్ అవధానం మొదలయింది. ఎంతో వేగంగా కేవలం 45 నిమిషాల్లో ముగిసిన ఈ అవధాన కార్యక్రమ ం సభికుల్ని ఎంతో అలరించింది. రాళ్లబండి అలవోకగా పృచ్ఛకులు అడిగిన సమస్యల్ని పూరించిన వైనం సభని రంజింపజేసింది. ఆచార్య పుదూర్ జగదీశ్వరన్, డాక్టర్ రమణ జువ్వాడి, రావు కల్వల, వంగూరి చిట్టెన్‌రాజు, ప్రసాద్ తోటకూర, కెసి చేకూరి తదితరులు పృచ్ఛకులుగా వ్యవహరించారు. అవధానం అనంతరం ప్రముఖ నేపథ్య గాయకులు జి.ఆనంద్ తన గానమాధుర్యంతో సభని అలరించారు.



తేనీరు విరామం తర్వాత కె.సి చేకూరి నిర్వహణలో గోష్టి మూడవ విభాగం మొదలయింది. స్థానిక రచయితలు, కవులు పాల్గొన్న ఈ విభాగంలో వంగూరి చిట్టెన్‌రాజు, శ్రీమతి అత్తలూరి విజయలక్ష్మి, డాక్టర్ రమణ జువ్వాడి, ఆచార్య పుదూర్ జగదీశ్వరన్, చంద్రశేఖర్ కన్నెగంటి, నందివాడ ఉదయభాస్కర్, గాయత్రి భోగవల్లి, డాక్టర్ బోయరెడ్డి సుబ్రమణ్యం, డాక్టర్ తారాకుమార్‌రెడ్డి, డాక్టర్ నరసింహారావు తదితరులు ప్రసంగించారు. డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తన జానపదగీతాలతో సభన ు హుషారెత్తించారు.

సాయంకాలం విశ్వనాథం పులిగండ్ల నిర్వహణలో నాలుగవ విభాగంలో శాస్త్రీయసంగీత విభావరి మొదలయింది. శాంత పులిగండ్ల నేతృత్వంలో మంజు తెలిదేవర, గాయత్రి భోగవల్లి, శ్రీదుల అపర్ణ, ధర్మవరపు శిరీష, అవధానుల విశాల బృందం ఆలపించిన అన్నమయ్య, త్యాగరాజు కీర్తనలు సభను రసజగత్తులో ఓలలాడించాయి.



అనంతరం విశిష్ట అతిధులందరినీ టాంటెక్స్ అధ్యక్షురాలు శ్యామ రుమాళ్ల, ఇతర కార్యవర్గ సభ్యులు దుశ్శాలువలతో, జ్ఞాపికతో సత్కరించారు. సాహిత్యవేదిక ఆవిర్భావానికి పునాది వేసిన వ్యవ స్థాపకులు ప్రసాద్ తోటకూరను టాంటెక్స్ సాహిత్య వేదిక తరపున విశిష్ట అతిధులందరూ కలసి సత్కరించారు. హిందు దేవాలయానికి, భోజన సదుపాయం కల్పించిన సరిగమ, కోకిల, రుచి ప్యాలెస్ తదితర ఇండియన్ రెస్టారెంట్లకు, సభ నిర్వహణకు సహకరించిన రాజేష్ పిల్లమర్రి, రాజారెడ్డి, అనంత్ మల్లవరపు, సురేష్ మండువ, శ్రీనివాస్ వీరపెల్లి, ఎన్నెమెస్ రెడ్డి, చంద్రబందార్, సాంబ దొడ్డా, రాధాకృష్ణ ఎర్రంశ్రీని తదితరులకు ధన్యవాదాలు తెలుపుతూ కెసి చేకూరి వందన సమ ర్పణతో వేడుకలు ముగిశాయి.